www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 27, ఏప్రిల్ 2025 | పేజీలు: 04




# కారు దిగి కాంగ్రెస్‌లోకి..

## రజతోత్సవ సభకు ముందే పాలకుర్తిలో బిగ్‌షాక్

- గులాబీ గూటిని వీడి కాంగ్రెస్‌లో చేరిన నియోజకవర్గ బీఆర్‌ఎస్ ముఖ్య నేతలు
- రోజు రోజుకి కాంగ్రెస్ కంచుకోటగామారుతున్న పాలకుర్తి
- పార్టీ బలోపేతం కోసం ఝాన్సీరెడ్డి.. నియోజవర్గ అభివృద్ధి కోసం యశస్వినిరెడ్డి అడుగులు
- స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న ఝాన్సీ, యశస్వినీరెడ్డిలు

తొర్రూర్/పాలకుర్తి,
(నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 26:

**బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ముందే** పాలకుర్తి నియోజకవర్గం లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రైట్ హ్యాండ్‌గా పిలువబడుతున్న ఓ ముఖ్య నేత నిన్నగాక మొన్న గులాబి గూటిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పాల కుర్తి బీఆర్ఎస్‌కు గట్టిషాక్ తగిలిం దని పలువురు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండ మెజార్టీగా నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి ఝాన్సీరెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకోవడంతో పాల కుర్తి నియోజకవర్గంలో గులాబీ పార్టీ జెండా కనుమరుగైనట్లేనని పలువురు భావిస్తున్నారు. బీఆర్ఎస్ (టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ)రజతోత్సవ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో ఆ పార్టీ మెజార్టీగా వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఎర్ర బెల్లి దయాకర్‌రావు ఖంగుతిన్నట్లు సమాచారం. మారో పక్కా ఇక్కడ జరు గుతున్న ఈ పరిణామాల నేపథ్యంలో గులాబీ బాస్‌కు ఏమని సంజాయిషీ చెప్పుతారనే విషయం చర్చ తావిస్తుంది. దీంతో పార్టీ క్యాడర్‌కు ఏ విధంగా మనోధైర్యం కల్పించాలో తెలియక అ యోమాయ స్థితిలో బీఆర్ఎస్ ఉన్నట్లు సమాచారం. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిపై ప్రజల్లో పెరుగుతున్న ఆధరణను చూసి మరి యు నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో కార్యకర్తలు ముఖ్య నాయ కులు చేరుతున్నాము అని వారన్నారు. ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలను కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్నారు. బట్టకాల్చి మీదేసినట్లు ప్రతిపక్షాలు మాట్లాడే మాటలు, చేసే తప్పుడు ఆరోపణలు నియోజకవర్గ ప్రజలు వినేస్థితిలోలేరని కాంగ్రెస్ నాయకులు బాహాటంగా చెబుతున్నారు.

### రోజురోజుకి కాంగ్రెస్ కంచుకోటగా మారుతున్న పాలకుర్తి

పాలకుర్తిలో బీఆర్ఎస్‌లో కీలకం గా ఉన్న నేతలు, కార్యకర్తలు ఆ పార్టీకి గుడ్‌బై మిగతా 2లో..



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే..



## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- రాజీవ్‌యువ వికాసం పథకం లబ్ధిదారుల దరఖాస్తులను త్వరగా పరిశీలించాలి
- ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణ పాడిగించిన ప్రక్రియను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాద్,
(నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 26:

**శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన** సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మండలాల ప్రత్యేక అధికారులు, మండ ల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సి పల్ కమిషనర్లు, హౌసింగ్ సంబంధిత అధికారులు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవె న్యూ) కె.వీరబ్రహ్మాచారిలతో కలిసి కలెక్ట ర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నేరవేరు స్తోందని పేర్కొన్నారు. మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలె ట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతి న పూర్తిచేయాలని సూచించారు. అలాగే బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబం ధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్‌లో నమోదు మిగతా 2లో..

# ఆవిష్కరణలతోనే విద్యార్థులకు భవిష్యత్

- ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల అద్భుతం..
- కళాశాల పేరిట సొంత ఇవియమ్ మిషన్ సృష్టి, ఎన్నికల నిర్వహణ
- మిషన్ ప్రదర్శనలో పాల్గొన్న చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు, ప్రిన్సిపాల్ గోపాల్, అకడమిక్ డైరక్టర్ అట్లూరి వెంకటరమణ



2లో..

# కారు దిగి.. కాంగ్రెస్‌లోకి..

(మొదటి పేజీ తరువాయి..)


చెప్పుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు పాలకుర్తి నియోజకవర్గంలో ర%ఝు%ñస్సీరెడ్డి సారథ్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతునే ఉన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో గులాబిపార్టీ జెండా ఎలిసి పోయినట్లే కనిపిస్తోంది. జరగబోయే స్థానిక ఎన్నికల వరకు ఇలానే జరుగుతే బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు దొరికే అవకాశం లేదని నియోజకవర్గంలో జోరుగా చర్చ జరుగుతుంది పాలకుర్తి నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఝాన్సీ రెడ్డి చక్రం తిప్పుతూ ప్రతిపక్షాల వ్యూహాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తల్లో నాయకుల్లో జోష్ ను నింపుతున్నారు వారం క్రితం జరిగిన ప్రెస్ మిట్ లో ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డి పై వస్తున్న అసత్య ప్రచారాలపై పాలకుర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఝాన్సీ రెడ్డి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఇకపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేలేదని ప్రతిపక్షాలను హెచ్చరించారు దీంతో నియోజవర్గంలో ఒక్కసారిగా వేడి వాతావరణం నెలకొంది. నాలుగు రోజుల క్రితం హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్క నాయకులకు ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటా అని ముఖ్య నేతల్లో ఉత్సవాన్ని ఝాన్సీ రెడ్డి నింపారు రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఝాన్సి రెడ్డి వారికి దిశనిర్దేశం చేశారు ముఖ్య నాయకులను ఝాన్సీ రెడ్డి సమన్వయం చేస్తూ పార్టీని బలోపేతం చేస్తు పాలకుర్తి నియోజకవర్గన్ని కాంగ్రెస్ కంచు కోటగా మారుస్తున్నారు

## నియోజవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పార్టీ బలోపేతం వైపు ఝాన్సీ రెడ్డి చూస్తుంటే పాలకుర్తి నియోజకవర్గం లో అభివృద్ధి వైపు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేకూరే విధంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారు ప్రతిరోజు నియోజకవర్గంలో ఊరూరు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలు పరిష్కరిస్తూ నియోజవర్గంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా అధికారులతో చర్చించి పార్టీలకతీతంగా అర్హులకి అందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు, ఇటువైపు ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పుకొడుతూ పాలకుర్తిలో అభివృద్ధి గురించి చర్చకు సిద్ధమని ప్రతిపక్షాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సవాల్ విసిరారు, నియోజవర్గంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా పలకరించి ఆర్థిక సహాయం చేస్తూ నిరంతరం జనం మధ్యలో ఉంటూ జనాల మనసు గెలుచుకుంటున్నారు, ఇలా ఝాన్సీ యశస్విని రెడ్డిలు నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా నాయకురాలుగా ఇద్దరు పేరు తెచ్చుకుంటున్నారు








# ఆవిష్కరణలతోనే విద్యార్థులకు భవిష్యత్

- ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల అద్భుతం..
- కళాశాల పేరిట సొంత ఇవియమ్ మిషన్ సృష్టి, ఎన్నికల నిర్వహణ
- మిషన్ ప్రదర్శనలో పాల్గొన్న ఛైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు, ప్రిన్సిపాల్ గోపాల్, అకడమిక్ డైరక్టర్ అట్లూరి వెంకటరమణ

**ఖమ్మంరూరల్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 26:**

ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విభాగం విద్యార్థినులు తమ మేథస్సుతో తయారు చేసిన ఇవియమ్ మిషన్ ద్వారా కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ఈ ఎన్నికలను ప్రారంభిస్తూ ప్రజాస్వామ్యం లో ఓటు దేశ గతిని మార్చే ఏకైక ఆయుధమని, ప్రభుత్వాలను మార్చగల శక్తి ఓటుకే ఉంటుందని ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. కళాశాల ఇసిఇ విద్యార్థినులు అధ్యాపకుల పర్యవేక్షణలో ఇవియమ్ తయారు చేయటం ఎన్నికలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ విద్యార్థినుల ఆలోచనలకు కార్యరూపం తీసుకురావటానికి నిరంతరం శ్రమిస్తున్నామని పరి శోధనలకు ప్రాధాన్యత ఇస్తూ నూతన ఆవిష్కరణలు మరిన్ని రావటానికి కళాశాల యాజమాన్యం తోడ్పాటుతో ముందుకు సాగుతున్నామని అన్నారు.మిషన్ ను తయారు చేసిన విద్యార్థినులను అభినందించారు.మనం ఏ దారి చూపుతామో ఆ దారే విద్యార్థినుల భవిష్యత్‌ను తీర్చి దిద్దుతుందని భవిష్యత్ అంతా నూతన ఆవిష్కరణలదేనని, ఏ.ఐ,డేటా సైన్స్,క్వాంటమ్ కంప్యూటింగ్ దేనని ఆ వైపుగా కళాశాల తన గమనాన్ని మార్చుకుంటుందని తెలిపారు.ఇ.వి.యమ్ మిషన్ నిర్మాణంలో సారథ్యం వహించిన విభాగాధిపతి డి.రమేష్, టీం లీడ్ నాగరాజు, ప్రాజెక్ట్ డిజైనర్ సాయి, విద్యార్థినులు ఎ.భావన, బి.వినీష, కె.ఆకాంక్ష, కె.శ్రావణిలను కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినులు అభినందించారు. కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు ఐయన్‌రావు, యంవిరావు, డాక్టర్ విజయలక్ష్మి, కుమారస్వామి పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ. లక్ష మంజూరు చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో సర్వే పక్కా సమాచారం సేకరించాలని, అర్హులైన లబ్ధిదారులు లిస్ట్ సిద్ధం చేయాలని సూచించారు. వెరిఫికేషన్ ఫామ్ ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా పక్కా సమాచారం వ్రాయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీ ప్రకారం కేటాయించిన జాబితా కచ్చితంగా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వేను ప్రత్యేక అధికారులు సూపర్వైజ్ చెయ్యాలని ప్రతీ రోజూ నివేదికలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తులను పరిశీలించి, యూనిట్స్ ప్రకారం వేరు వేరు గా సిద్ధం చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ పొడిగించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ ఫీజు చెల్లించిన వారికి ప్రోసిడింగ్ కాపీలు మంజూరు చేయాలని, మిగిలిన వారికి స్వయంగా ఫోన్, చేసి పొడిగించిన ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోనేల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, గృహ నిర్మాణ పీడీ రాజయ్య, డీఆర్డీఓ పిడి మధుసూదన్ రాజు, డీసీఓ వెంకటేశ్వర్లు,బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, మండలాల ప్రత్యేక్య అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీసీఎస్ఓ నర్సింహరావు

**పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-26:**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యంను విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సింహరావు అన్నారు. శనివారం మండలంలోని చిట్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. అలాగే మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ గణేష్ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. సన్న రకంకు రూ. 500 బోనస్సు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రైతులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త, చెదారం లేకుండా ఆరిన ధాన్యంను తీసకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్, ఏఓ స్వామి నాయక్, పీఏసీఎస్ సీఈఓ మురళి, ఏఈఓలు రాజు, యశస్విని, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం సొరంగంలో సహాయక చర్యలు నిలిపివేయడం ప్రభుత్వ వైఫల్యమే.!

**-అవగాహన లేకుండా పనులు మొదలుపెట్టి ఎనిమిది మంది ప్రాణాలు బలిగొన్నారు**

**-మరణించిన వారి కుటుంబాలకు కడుపు కోత మిగిల్చారు**

**-కార్మికులు సొరంగంలో మృతి చెందితే మంత్రులు హెలికాప్టర్ లో విహరిస్తూ చేపల కూరలు తిని హంగామా చేశారు**

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



శ్రీశైలం సొరంగ మార్గంలో ఆరుగురు కార్మికుల మృతదేహాలను బయటకు తీయకుండా నే కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలు సహాయక చర్యలు నిలిపివేయడం దారుణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వనపర్తి లోని తన నివాసం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. సొరంగ పనులపై అవగాహన, సమీక్ష లేకుండా హడావిడిగా పనులు మొదలుపెట్టి ఎనిమిది మంది ప్రాణాలు బలిగొన్నారని చెప్పారు. సొరంగంలో ఇద్దరు కార్మికుల మృతదేహాలను బయటకు తీసి 63 రోజుల తర్వాత మిగిలిన వారిని వదిలేసి చేతులెత్తేశారని గుర్తు చేశారు. ఓ పక్క సొరంగంలో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు గల్లంతై వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు అవిశ్రాంత కృషి చేస్తుంటే రాష్ట్ర మంత్రులు హెలికాప్టర్ లో విహరిస్తూ చేపల కూరలు తిని హంగామా చేశారే తప్పితే ముఖ్యమంత్రి అధికారికంగా ప్రమాదం విషయంలో ప్రకటన చేయలేదని అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు వారి మృతదేహాలను అప్పగించకుండా కనీసం చివరి చూపు కూడా నోచుకోని దయనీయ పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. శ్రీశైలం సొరంగ ప్రమాదం సహాయక చర్యల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.



## వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

**-అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు అన్నారు.
శనివారం పెద్దమందడి మండలంలోని అల్వాల, జగత్ పల్లి, చిన్న మందడి, పెద్దమందడి, మణిగిల్ల గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులు సేద తీరేందుకు కొనుగోలు కేంద్రాల్లో టెంట్, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని లేకుంటే సెంటరును మూసివేస్తామని హెచ్చరించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల పై ఉందని సూచించారు.
అదేవిధంగా తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని గోదాములకు తరలించాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. లారీలు పెట్టడంలో ఆలస్యం చేయవద్దని, అలా చేస్తే బరువు తగ్గి రైతులు నష్టపోతారని సూచించారు. అనంతరం వెల్టూరు, మదనపూర్ గోదాములు పరిశీలించారు.



## ఎల్ఓసి అందజేత

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తికి చెందిన హాజీరా బేగం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మేగారెడ్డి హైదరాబాదులోని తన కార్యాలయంలో శనివారం రెండున్నర లక్షల ఎల్ఓసి అందజేశారు. హజీరా బేగం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె ఆర్థిక పరిస్థితి బాగోలేనందున ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం ఇప్పించాలని కుటుంబీకులు ఎమ్మెల్యే మేగారెడ్డికి విన్నవించారు. ఈ నేపథ్యంలో మేఘారెడ్డి స్పందిస్తూ రెండున్నర లక్షల ఎల్ఓసి మంజూరు చేయి ంచి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక ఎలక్షన్లలో మహిళలు సత్తా చాటాలి

**నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 26



తొర్రూరు పట్టణంలో మహిళా నాయకులతో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎలక్షన్లలో మహిళలు సత్తా చాటాలని నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహిళలకు పెద్దపీట వేసిందని,కాంగ్రెస్ పార్టీకి మహిళా శక్తి ఎంతగానో తోడ్పడుతుందని,రాష్ట్రమంతటా మహిళల ఆదరణ కాంగ్రెస్ పార్టీకి ఉందని, కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మహిళలు పోటీపడి ప్రజాసేవ చేస్తూ స్థానిక ఎలక్షన్లలో వారి సత్తా చాటాలని,అదేవిధంగా సాటి మహిళలను చైతన్య పరిచి వారి ఎదుగుదలకు కృషి చేయాలని, ఈ పోటీ ప్రపంచంలో ఎక్కడ తగ్గకుండా మగవారికి దీటుగా మహిళలు కూడా అన్ని అవకాశాలు పొందాలని,అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్లాలని,ఇక్కడ నాయకత్వం వహిస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఒక మహిళ కావడంతో మిమ్మల్ని అందరిని కూడా అన్ని రంగాలలో ప్రోత్సహిస్తుందని,శాసనసభ్యురాలుతో పాటు నేను కూడా మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేసే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి మహిళలకు తగిన గౌరవం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి లతోపాటు మండలం నుంచి అన్ని గ్రామాల మహిళా పార్టీ అధ్యక్షురాలు,పట్టణంలోని 16 వార్డులకు సంబంధించిన మహిళ కోఆర్డినేటర్లు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతికి ఘనంగా వీడ్కోలు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ**

**సీనియర్ సివిల్ జడ్జి శాలిని శాకెల్లి**

నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 26



మహబూబాబాద్ పట్టణంలోని అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా మూడున్నర సంవత్సరాల పాటు పనిచేసి మేడ్చల్ మల్కాజిగిరికి బదిలీపై వెళ్తున్న జూనియర్ సివిల్ జడ్జి తిరుపతికి న్యాయశాఖ ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, తిరుపతి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ జిల్లాలోని మరో రెండు కోర్టులకు ఏకకాలంలో అదనపు బాధ్యతలు నిర్వహించి రెగ్యులర్ కోర్టులోనే కాకా లోక్ ఆదాలత్ లో కూడా వేలాది కేసులను పరిష్కరించి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని, తనదగ్గర పనిచేసే ప్రతి ఉద్యోగి అభిమానాన్ని చూరగొన్నాడని ఇదే స్ఫూర్తిని కొనసాగించి తను వెళ్లే కోర్టులో కూడా ఎక్కువ కేసులను పరిష్కరించి న్యాయశాఖకు మంచి పేరు తేవాలని వారికి వారి కుటుంబసభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్జి తిరుపతి మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జడ్జికి, సీనియర్ సివిల్ జడ్జికి కృతజ్ఞతలు, సహకరించిన న్యాయశాఖ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ శాలిని సాకెల్లి, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతికుమార్, సీనియర్ సూపరిండెంట్లు శైలజ, మూర్తి, సంతోష్ కుమార్, సూపరిండెంట్లు డోలి అనిల్, వెంకన్న, అమరేందర్, పూస శ్రీనివాస్, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోలేపల్లి శ్రీనివాస్ వారి కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ముబీన్ అహ్మద్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

**-డ్రంక్ అండ్ డ్రైవ్ బాధితులు, మైనర్లకు కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు**

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హెచ్చరించారు. శనివారం పట్టణ పోలీసు స్టేషన్, ట్రాఫిక్ పోలీసు స్టేషన్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ బాధితులు, మైనర్లు వాహనాలు నడిపితే ప్రతి శనివారం కౌన్సెలింగ్ ఇచ్చేందుకు కౌన్సిలింగ్ సెంటర్లను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మైనర్లు బైకులు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు శిక్షలు ఉంటాయని, లైసెన్సులు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. మోటార్ వాహనాల చట్టం 2019 ప్రకారం 119 ఏ ప్రకారం సంబంధిత కోర్టులో హాజరు పరిచి వాహన యజమానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష 25వేల జరిమానా విధించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిఐ కృష్ణయ్య పట్టణ ఎస్సై హరిప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కెట్ చైర్మన్ శ్రీనివాసగౌడ్ జన్మదిన వేడుకలు

**-కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపిన సన్నిహితులు, రాజకీయ పార్టీల నాయకులు**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం జిల్ల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ఉదయం చింతల హనుమాన్ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులతో ఆశీర్వాదాలు అందుకున్నారు. ఆ తర్వాత రాజకీయ పార్టీల నాయకులు, గౌడ సంఘం నాయకులు, ఆంజనేయ స్వామి భక్తులు, మునిసిపల్ కార్మికులు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కుల, ప్రజా సంఘాల ప్రతినిధులు, ఆప్తులు శ్రీనివాస్ గౌడ్ ను పూల మాలలు, శాలువాలు, బోకేలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతల హనుమాన్ ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. జన్మదిన వేడుకలను సామాన్య ప్రజల మధ్యలో, దైవ సన్నిధిలో జరుపుకోవడం ఆనందంగా ఉందని శ్రీనివాస గౌడ్ ఆనందం వెలిబుచ్చారు. 40 ఏళ్ల తన రాజకీయ జీవితంపై రూపొందించిన డాక్యుమెంటరీని పలు రాజకీయ పార్టీల నాయకులు, ఆప్త మిత్రులు, సన్నిహితులు, ఆంజనేయ స్వామి భక్తులతో కలిసి ఆవిష్కరించారు.

పార్టీలకు అతీతంగా అందరితో కలుపుకుపోయే మృదు స్వభావం కలిగిన శ్రీనివాస్ గౌడ్ రాజకీయ జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయమని పలువురు రాజకీయ పార్టీల నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు సురేష్ గౌడ్, కృపానందం గౌడ్, కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ రామ్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్, మాలపల్లి రామన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, నాగవరం మధుసూదన్ గౌడ్, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, సతీష్ యాదవ్, కూరగాయల రవి, ఎస్ కే షఫీ, రణధీర్ రెడ్డి, రాహుల్ గాంధీ, న్యాయవాది చిరంజీవి మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# బుల్లెట్ వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చితే చర్యలు తప్పవు

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

బుల్లెట్ వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హెచ్చరించారు. కంపెనీ నుంచి వచ్చిన సైలెన్సర్లకు బదులు మోడీఫైడ్ సైలెన్సర్లు బిగించి రోడ్లపై భారీ శబ్దాలతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తూ తీవ్రమైన శబ్దం వల్ల కర్ణభేరి దెబ్బతినే అవకాశం ఉండడంతో ట్రాఫిక్ పోలీసులు నెల రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 66 సైలెన్సర్లను జప్తు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు శనివారం పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా రోడ్డుపై సైలెన్సర్లను పరిచి రోడ్డు రోలర్ ద్వారా వాటిని తొక్కించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇక ముందు కూడా ఎవరైనా భారీ శబ్దాలు వచ్చే సైలెన్సర్లు బిగించుకొని రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ కృష్ణయ్య పట్టణ ఎస్ఐ హరిప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 26**

నిరుపేద బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచి ఆర్థిక చేయూత అందజేశారు. మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన దడిగల రాములమ్మ ఇటీవల మరణించగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు సందర్శించి పరామర్శించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మండల మహిళ నాయకురాలు మాలోతు సునీత రాజేందర్ రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా,గ్రామ కాంగ్రెస్ నాయకులు దేశ గాని బిక్షపతి గౌడ్ 50 కిలోల బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న పార్టీ కుటుంబాలను ఆదుకునేందుకు ఎల్లవేళలా ముందు ఉంటామని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల సహకారంతో కష్టకాలంలో అండగా నిలుస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కుమార్, కాంగ్రెస్ నాయకులు దామోదర్ రావు,దీకొండ యాకన్న, బందు వెంకన్న, పబ్బాల రాము, బందు సంజీవ, దీకొండ సుధాకర్, యూత్ నాయకులు రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల ఉచిత వైద్య శిబిరం విజయవంతం




**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని కోర్టుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభుత్వ న్యాయవాది డి. కిరణ్ కుమార్ అన్నారు. బార్ అసోసియేషన్ నేతృత్వంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా జడ్జి ఎంఆర్ సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పని ఒత్తిడి లో పడి ఆరోగ్యాలను పట్టించు కోవడం లేదని దీని వల్ల ఇబ్బందులు ఎదురుకుంటామని ఆమె అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధ్యం అవుతుందని అన్నారు. దాదాపు 300 మంది జ్యుడీషియల్ సిబ్బంది,న్యాయవాదులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 30 మంది హైదరాబాద్ యశోద హాస్పిటల్ సిబ్బంది అన్ని రకాల టెస్ట్ లకు సంబంధించిన పరికరాలను తెచ్చి శిబిరాన్ని విజయ వంతం చేసారు. అనంతరం డాక్టర్లకు శాలువాలు, మెమోంటలను అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి లు కలర్చన, రజని, కవిత జూనియర్ సివిల్ జడ్జిలు రవి కుమార్, జానకి, బండారి శ్రీలత, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకటరమణ, సీనియర్ న్యాయ వాదులు, మోహన్ గౌడ్, గోపాల్ రెడ్డి, మోహన్ కుమార్, డాక్టర్లు విశ్వేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, శ్రీకాంత్, రమేష్, ప్రశాంత్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





# బైండోవర్ ఉల్లంఘించిన నలుగురికి జరిమానా

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 26**



గుడుంబా రవాణా,తయారీ కేసులో పట్టుబడి బైండోవర్ ఉల్లంఘించిన నలుగురికి జరిమానా విధించినట్లు ఎక్సైజ్ ఏ ఈఎస్,తొర్రూరు ఇన్చార్జ్ రాజేశుని ప్రవీణ్ తెలిపారు. ఏఈఎస్ ప్రవీణ్ తెలిపిన వివరాల మేరకు...తొర్రూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో గతంలో గుడుంబా కేసుల్లో పట్టుబడ్డ పలువురు బైండోవర్ ఉల్లంఘించి గుడుంబా తయారీ, విక్రయాలు జరిపారు.తొర్రూరు ఎక్సైజ్ పరిధి నెల్లికుదురు మండలంలోని రామోజీ తండాకు చెందిన భూక్య నీలమ్మ, గుగులోతు గోరు, భూక్య సరిత,నరసింహుల పేటకు చెందిన బొడ్డు సరితలు బైండోవర్ ఉల్లంఘించినందున వారికి ఒక్కొక్కరికి రూ.50 వేలచొప్పున మొత్తం రూ.2 లక్షల బ్రీచ్ పెనాల్టీ విధించడం జరిగిందన్నారు. గతంలో గుడుంబా తయారీ విక్రయాలు జరుపుతూ పట్టుబడగా వారిని ఎక్సైజ్ అధికారులు స్థానిక తహసీల్దారుల ఎదుట బైండోవర్ చేసి జరిమానా విధించినట్లు తెలిపారు.సారా తయారీకి వినియోగించే బెల్లం,ఇతర ముడి పదార్థాల క్రయవిక్రయాలు,రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుడుంబా కేసుల్లో పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని, సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని,జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి, ఎన్.శంకర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.